జాతీయ తెలుగు దినపత్రిక
# తెహల్కా
ప్రతి వార్త సంచలనం
హైదరాబాద్, విజయవాడ | శుక్రవారం | 10-04-2026 | పేజీలు : 6

తెహల్కా
వార్తలను వెలికితీసే శక్తి మీలో ఉందా?
మాకు కావలసిన జర్నలిస్టులు మీరే!
జిల్లాల వారీగా మా టీమ్‌ను విస్తరిస్తున్నాం.
సిరీస్‌గా పని చేసే RCలు కావాలి.
మీకు జర్నలిజంపై ఆసక్తి, సామాజిక బాధ్యత
మరియు ధైర్యం ఉన్నాయా?
మీ కలలను నిజం చేసుకునే అవకాశం!
WhatsApp 9908711228

## విద్యాభివృద్ధికి రూ.110 కోట్ల

# సీఎస్ఆర్ నిధులు

### - వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్న సీఎం

కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఆయా కంపెనీలు చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. విద్యాభివృద్ధికి సీఎస్ ఆర్ నిధులు తోడైతే పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి నైపుణ్యం లభిస్తుందని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సమాజాభివృద్ధికి వెచ్చించే మొత్తాన్ని ఖర్చుగా కాకుండా, భాగస్వామ్యంగా చూడాలని సీఎం అన్నారు. విద్యాభివృద్ధికి రూ.110 కోట్లు ఇచ్చేందుకు మూడు కంపెనీలు ముందుకొచ్చాయి.



**విద్యపై పెట్టే వ్యయం - భవిష్యత్ తరాలపై పెట్టుబడి :** విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బుధవారం సమావేశమయ్యారు. కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నయినా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం, కంపెనీలు కలిసి తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్ది, భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకునేలా తయారు చేద్దామని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు.

**ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నియామకం :** రాష్ట్రంలోని విద్యార్థుల్లో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని, వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సీఎం గుర్తు చేశారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్

మిగతా 2లో



# నారీశక్తిని బలోపేతం చేద్దాం

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, బాధ్యతాయుత వైఖరితో సహకారాన్ని అందించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజనాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా

మిగతా 2లో

## స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి: కేంద్రం





శబరిమల ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల వయస్సు మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం గట్టిగా సమర్థించింది. 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పు పురుషులు ఉన్నతులని, మహిళలు తక్కువ స్థాయి వారన్న ఆపోహ ఆధారంగా ఇచ్చినట్లు అభిప్రాయపడింది. ఇది కేవలం మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన విషయమని స్పష్టం చేసింది. వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ చేపట్టింది.

మిగతా 2లో

## సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం రాజ్యాంగ బద్ధంగా పోరాటం



### - తిపిరి తిరుపతి ఏ దేవ్ జీ
### - 42 ఏళ్ల తర్వాత పుట్టిన కోరుట్ల గడ్డపై మాజీ మావోయిస్టు అగ్రనేత

సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం కోరుట్ల చేరిన మాజీ మావోయిస్టు అగ్రనేత తిపిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో గల తన స్వగృహానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన చిననాటి మిత్రులు, బంధువులు ఆయనను కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

**42 సంవత్సరాలుగా ప్రజల పక్షాన అజ్ఞాతంలో దేశ వ్యాప్తంగా ఉద్యమించిన నాయకుడు**

ఇంటికి చేరుకుని బంధువులను కలిసిన తిరుపతి భావోద్వేగానికి లోనయ్యాడు. ఇంట్లోకి వెళ్లి స్వర్గస్తులైన తన తల్లిదండ్రుల ఫోటోలకు నివాళులు

మిగతా 2లో

## 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్



లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్‌నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధినియంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం

మిగతా 2లో



2లో

## 15 ఏళ్లుగా ముఖ్యమంత్రి- సొంత ఇల్లు, కారు లేవు- మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంత?

## బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా: కేటీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డి



2లో



2లో

## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: హరీశ్ రావు

# విద్యాభివృద్ధికి రూ.110 కోట్ల సీఎస్ఆర్ నిధులు

నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించామని సీఎం తెలిపారు.

**దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగం :** కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చునని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయన్న సీఎం, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

**రాష్ట్రంలో సీఎస్ఆర్ సెల్ :** సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టే కార్పొరేట్ సంస్థలను ప్రభుత్వం తరఫున అభినందించాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఇందుకోసం ఒక ప్రత్యేక కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత సెల్, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలోని కార్పొరేట్ కంపెనీలు సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న, కొత్తగా చేపట్టేందుకు వీలున్న కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులో ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నింటిని కో-ఆర్డినేట్ చేసే బాధ్యతలతో రాష్ట్రస్థాయి సెల్ నిర్వహించాలి. పేదలకు విద్య, వైద్యం అందించడం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల తెలిపారు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ

పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**మహిళల భాగస్వామ్యంతో జన జీవితాలు సుసంపన్నం**

భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్యమైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలలో భారతీయ మహిళలకు విద్యా వనరులు, ఆరోగ్య వసతులు, ఆర్థిక సదుపాయాలను పెద్దఎత్తున అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటన్నింటి ఫలితంగా ఆర్థిక, సామాజిక వ్యవహారాల్లో మహిళల భాగస్వామ్యం చాలావరకు పెరిగిందన్నారు. కానీ రాజకీయాలు, చట్టసభల్లో మాత్రం మహిళల ప్రాతినిధ్యం జనాభాకు సరిసమాన స్థాయిలో లేకుండా పోవడం అనేది దురదృష్టకర అంశమని ప్రధాని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పాలనలో, నిర్ణయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే వారు తమ అనుభవాలు, ఆలోచనలతో జన జీవితాలను సుసంపన్నం చేసి, పాలనలో నాణ్యతను పెంచుతారని మోదీ చెప్పారు.

**వాయిదా వద్దు- 2029 నుంచే అమలు**

"2029లో జరగనున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తేవడం తప్పనిసరి. ఈ బిల్లు అమలుపై పార్లమెంటు ఆమోదాన్ని పొందే ప్రయత్నాన్ని వాయిదా వేయడం అంటే, అసమానతలను ఇంకా పొడిగించడమే అవుతుంది. భారత్ వికసిస్తున్న ఈ తరుణంలో, దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో అవకాశాలు పెరగాలి. తద్వారా మహిళా వికాసంపై భారత్ నిబద్ధతకు గౌరవం లభిస్తుంది. భారత ప్రజాస్వామ్యంలో మహిళలకు అవకాశాలను పెంచడం ద్వారా దాన్ని మరింత జవాబుదారీగా, భవిష్యత్ అవసరాలను తీర్చేదిగా తీర్చిదిద్దుకుందాం. ప్రజాస్వామిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు గత కొన్ని దశాబ్దాల్లో నాటి ప్రభుత్వాలు కూడా చాలానే ప్రయత్నాలు చేశాయి. ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. బిల్లుల ముసాయిదాలను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కానీ వాటికి ఎన్నడూ పార్లమెంటు ఆమోదం లభించలేదు. కానీ చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే అంశంపై అన్ని రాజకీయ పక్షాల్లో ఏకాభిప్రాయం అదే విధంగా కొనసాగింది. ఈక్రమంలోనే 2023 సెప్టెంబరులో నారీశక్తి వందన్ అధినియం చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఆ చారిత్రక ఘట్టం చోటుచేసుకున్న రోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నాను" అని ప్రధాని మోదీ బ్లాగ్‌లో రాశారు.

**సమసమానత్వ భావనకు ఆచరణ రూపు**

"మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనేవి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన అంశం. దీన్ని అమల్లోకి తెస్తే మన దేశం సమసమానత్వ భావనకు ఆచరణ రూపును ఇచ్చినట్టు అవుతుంది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ఆచరణ రూపాన్ని ఇవ్వడం మనందరి బాధ్యత. దేశ భవిష్యత్ నిర్మాణంలో పౌరులు అందరికీ సరిసమాన భాగస్వామ్యాన్ని, ప్రాతినిధ్యాన్ని కల్పించడం తప్పనిసరి. ఈవిషయంలో ఇక ఏమాత్రం జాప్యం జరగకూడదు. దీనిలో ఏ మాత్రం జాప్యం జరిగినా సమానత్వ భావనకు, ప్రజాస్వామిక సమ్మిళిత తత్వానికి విఘాతం కలుగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పండుగల సీజన్‌లోనే చారిత్రక పార్లమెంటు సెషన్**

"మన దేశంలో త్వరలోనే పండుగల సీజన్ మొదలుకాబోతోంది. అసోంలో రంగోలీ బిహు, ఒడిశాలో మహా బిషుబ పనా సంక్రాంతి, బంగాల్‌లో పోయిల బైశాఖ్, కేరళలో విషు, తమిళనాడులో పుథాండు, పంజాబ్ ఉత్తరాది రాష్ట్రాల్లో బైశాఖి పర్వదినాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగం కానున్న యావత్ దేశ ప్రజలకు నా తరఫున శుభాకాంక్షలు. ఈ పర్వదినాలు అందరి జీవితాల్లో ఆనందకాంతులను నింపాలని నేను కోరుకుంటున్నాను. ఏప్రిల్ 11న మహాత్మా పూలే 200వ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరగనున్నాయి. ఏప్రిల్ 16న చారిత్రక పార్లమెంటు సెషన్ మొదలుకానుంది. ఇది మన దేశ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను ప్రసాదిస్తుంది. రాజ్యాంగ విలువలకు, సమసమానత్వ భావనకు, ప్రజాస్వామిక స్ఫూర్తికి ఊపిరులు ఊదే నిర్ణయాన్ని ఆ మూడు రోజుల పార్లమెంటు సెషన్‌లో తీసుకోబోతున్నాం" అని ప్రధాని మోదీ వెల్లడించారు.

# 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్

చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్ నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్దరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు? 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికి ఏదీ అడ్డురాదు." అని స్టాలిన్ అన్నారు.

## 15 ఏళ్లుగా ముఖ్యమంత్రి- సొంత ఇల్లు, కారు లేవు-

# మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంత?

ఆమె ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఒకటి రెండు కాదు దాదాపు పదిహేనేళ్ల నుంచి బంగాల్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో నిరాడంబర జీవితం గడుపుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు మమతా బెనర్జీ. ఇప్పటికీ తనకు సొంత ఇల్లు, భూమి కూడా లేదని ఆమె చెప్పారు. త్వరలో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భవానీపూర్ నుంచి పోటీ చేస్తోన్న మమతా బెనర్జీ, బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఆమె ఆస్తుల వివరాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

**దీదీ ఆస్తుల వివరాలిలా**

కాగా, నామినేషన్ పత్రాల్లో మమతా బెనర్జీ తెలిపిన వివరాల ప్రకారం కాళీఘాట్‌లోని 30బీ హరీశ్ ఛటర్జీ వీధిని తన అడ్రస్‌గా పేర్కొన్నారు. అయితే, ఆ ఇల్లు కూడా ఆమె పేరు మీద రిజిస్టర్ అయి లేదని వెల్లడించారు. తనకు ఎలాంటి పెట్టుబడులు లేవని, అలాగే అప్పులు కూడా లేవని వివరించారు.

మమత పేరున వ్యవసాయ భూమి, స్థలం గానీ, నివాస సంబంధిత ఆస్తులు గానీ లేవు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని చెప్పారు.

చేతిలో రూ.75,700 నగదు ఉన్నట్లు మమత తన అఫిడవిట్‌లో వెల్లడించారు. దీదీ పేరుపై రెండు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ఇందులో ఒకటి వ్యక్తిగత ఖాతా కాగా అందులో రూ.12,36,209 ఉన్నట్లు మమత చెప్పారు. రెండోది ఎన్నికల సంబంధిత ఖర్చుల కోసం తీసుకున్న బ్యాంకు అకౌంట్. అందులో రూ.40వేలు మాత్రమే ఉన్నట్లు తెలిపారు.

ఇంకా బ్యాంకు డిపాజిట్లు, నగదు, బంగారు ఆభరణాలు అన్నీ కలిపితే ఆమె చరాస్తుల విలువ రూ.15.37లక్షలుగా ఉంది. గత ఐదేళ్లలో మమతా బెనర్జీ ఆస్తులు తగ్గడం గమనార్హం. 2021లో ఆమె చరాస్తుల విలువను రూ.16.72లక్షలుగా పేర్కొన్నారు.

దీదీ వద్ద కేవలం 9.75 గ్రాముల బంగారం ఉంది. 2021లో దాని విలువ రూ.88,837 కాగా, ప్రస్తుతం పసిడి విలువ భారీగా పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు మమతా బెనర్జీ తన అఫిడవిట్‌లో వెల్లడించారు. రాయల్టీలు, బ్యాంకు వడ్డీలే తన ప్రాథమిక ఆదాయ వనరుగా పేర్కొన్నారు. మమతా బెనర్జీ 1970లో దేశబంధు శిశు శిక్షాలయ నుంచి మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. 1974లో గ్రాడ్యుయేషన్ పట్టా అందుకోగా, కలకత్తా యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేశారు. కాగా, దీదీపై ఇప్పటివరకు ఎలాంటి కేసులు లేవు.

బంగాల్ నిజంగానే 'చొరబాట్ల కర్మాగారం' అయితే దూఖీ ఏం చేస్తోంది : మమత బెనర్జీ

ఇదిలా ఉండగా బంగాల్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికే దీజీూ కుట్ర పూరితంగా ఓటర్ల జాబితా నుంచి 90 లక్షలకు పైగా పేర్లను తొలగించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర 24 పరగణాల జిల్లాలోని మీనాఖన్‌లో జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ పాల్గొన్నారు.

బెంగాల్‌లో ప్రక్రియ ద్వారా మైనారిటీలు, మతువా, రాజ్‌బన్షీ సామాజిక వర్గాలను లక్ష్యంగా చేసుకొని పేర్ల తొలగింపులు జరిగాయని మమతా బెనర్జీ ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ఓటర్లందరికీ న్యాయం జరిగేలా తృణమూల్ కోర్టును ఆశ్రయిస్తుందని ఆమె తెలిపారు. దీజీూ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే వారిని వేధిస్తున్నారని, వారిని చొరబాటుదారులుగా ముద్ర వేస్తున్నారని సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. బెంగాలీ భాషను విదేశీ భాషగా అభివర్ణిస్తూ బెంగాల్ సంస్కృతిని, అస్తిత్వాన్ని దీజీూ దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. ఒకవేళ బంగాల్ నిజంగానే 'చొరబాట్ల కర్మాగారం' అయితే అసలు మీ దూఖీ ఏం చేస్తోందని ప్రధాని మోదీని నేరుగా ప్రశ్నించారు.

# అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలకు రంగం సిద్ధం



పాకిస్థాన్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలకు రంగం సిద్ధమైంది. ఇస్లామాబాద్‌లో జరిగే ఈ భేటీలో ఇరుదేశాల నేతలు శాశ్వత శాంతి దిశగా చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో పాల్గొనే అమెరికా ప్రతినిధుల బృందానికి ఆదేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం వహించనున్నారు. ఈ చర్చలు ప్రధానంగా ఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాల ప్రణాళిక ఆధారంగా జరగనున్నాయి.

**శాశ్వత శాంతి ఒప్పందంగా మార్చేందుకు చర్చలు**

ఇరాన్‌పై ఆంక్షలు ఎత్తివేత, భవిష్యత్తులో ఇరాన్‌పై దాడులు జరగకుండా హామీ, హర్మూజ్ జలసంధిపై తమ నియంత్రణ కొనసాగాలన్న టెహ్రాన్ డిమాండ్, ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాల భవిష్యత్తుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. తాత్కాలిక కాల్పుల విరమణను శాశ్వత శాంతి ఒప్పందంగా మార్చేందుకు చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాక్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఇందుకోసం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. శాంతి చర్చలకు మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే సౌదీ అరేబియా, కెనడా, కువైట్ విదేశాంగ మంత్రులతో సంప్రదింపులు జరిపారు.

**హై అలర్ట్ ప్రకటించిన పాక్ ప్రభుత్వం**

అయితే, భేటీ దృష్ట్యా ఇస్లామాబాద్ నగరమంతా పాక్ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసిన అధికారులు గురువారం, శుక్రవారం రెండ్రోజులు పాటు స్థానికంగా సెలవులు ప్రకటించారు. ఇప్పటికే 30 మంది సభ్యులతో కూడిన అమెరికా భద్రతా బృందాలు ఇస్లామాబాద్‌కు చేరుకొని ఏర్పాట్లను సమీక్షించాయి. అటు ఈ భేటీ కోసం ప్రపంచదేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ చర్చలు సఫలమైతే పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుంది.

**అప్పటివరకు అమెరికా సైన్యం ఇరాన్ సరిహద్దుల్లోనే ఉంటుంది!**

అసలైన ఒప్పందం అమలు చేసే వరకూ అమెరికా సైన్యం ఇరాన్ సరిహద్దుల్లోనే ఉంటుందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బందితో పాటు అదనపు మందుగుండు సామగ్రి, ఆయుధాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఇప్పటికే గణనీయంగా బలహీనపడిన శత్రువును అవసరమైతే పూర్తిగా నాశనం చేయడానికి ఏం చేసేందుకైనా సిద్ధమని పేర్కొన్నారు. ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించే అవకాశం చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకునేందుకు ఒప్పుకునేదిలేదని స్పష్టంచేశారు. హర్మూజ్‌ను తెరవాల్సిందేనని ట్రంప్ స్పష్టంచేశారు.

**హెజ్‌బొల్లాపై దాడులను ఆపాలి : ఇరాన్**

అటు హెజ్‌బొల్లాపై దాడులను ఆపాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. వారిపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగితే బలమైన ప్రతిస్పందనలు ఉంటాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ హెచ్చరించారు. తాత్కాలిక ఒప్పందం లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు. అయితే దీనిని అమెరికా, ఇజ్రాయెల్‌లు ఖండిస్తున్నాయి. మరోవైపు, సీజ్‌ఫైర్ గురించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌లు తనతో చర్చలు జరిపారని, ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని ట్రంప్ ఇదివరకే స్పష్టం చేశారు.

**హర్మూజ్ జలసంధి మూసివేయడంపై మండిపడ్డ యూఏఈ**

హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంపై యూఏఈ మండిపడింది. అత్యంత కీలకమైన ఈ నౌకాయాన మార్గాన్ని ఆయుధంగా మార్చుకోవడాన్ని ఏ రూపంలోనూ అంగీకరించబోమని యూఏఈ ప్రభుత్వ రంగ చమురు సంస్థ సీఈఓ సుల్తాన్ అల్-జాబర్ స్పష్టం చేశారు. ఈ జలసంధిని ఇరాన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించారు. ప్రతి నౌక ఎటువంటి షరతులు లేకుండా ఈ మార్గంలో ప్రయాణించే హక్కును కలిగి ఉండాలన్నారు. ఎవరు వెళ్లాలి, ఏ నిబంధనలతో వెళ్లాలనే నిర్ణయించే చట్టబద్ధమైన హక్కు ఏ దేశానికీ లేదని పేర్కొన్నారు.

## స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి: కేంద్రం

కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు.

**పురుషులకు కూడా ఆంక్షలు : తుషార్ మెహతా**

దేశంలో పలు ఆలయాల్లో పురుషులకు సైతం అనుమతి లేదని తుషార్ మెహతా తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా రాజ్యాంగ ధర్మాసనానికి సమర్పించారు. మన దేశంలో పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు కూడా ఉన్నాయని, దేవి భగవతి టెంపుల్స్‌లో కొన్నేళ్లుగా ఇలాంటి ఆచారం కొనసాగుతోందని చెప్పారు. శతాబ్దాలుగా వస్తున్న ఆచారం ప్రకారం కేరళలోని కొట్టంకులంగర శ్రీ దేవి ఆలయంలో చమయవిళక్కు ఉత్సవం సందర్భంగా పురుషులు మహిళల్లా చీరకట్టుకుని వెళ్తారని తెలిపారు. ఈ అలంకరణలో ఇంట్లో మహిళలే వారికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. మత విశ్వాసాలు పురుషుల కేంద్రకృతంగా లేదా మహిళా కేంద్రకృతంగా ఉన్నాయనే ప్రశ్న ఉత్పన్నం కాదని తుషార్ మెహతా వాదించారు. శబరిమల కేసులో ఇది భక్తుల విశ్వాసాలకు సంబంధించినదిగా చూడాలని తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. రాజ్యాంగ నైతికత ఆధారంగా కాకుండా, మతవిశ్వాసాల ప్రాతిపదికన ఈ ఆచార వ్యవహారాలను చూడాలని అదనపు సొలిసిటర్ జనరన్ కేఎం నటరాజ్ వాదించారు.

**'మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉంది'**

మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని బుధవారం సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదని తెలిపింది. న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవన్న కేంద్ర వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. 2018 సెప్టెంబర్‌లో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న శతాబ్దాల నాటి ఆచారాన్ని సుప్రీంకోర్టు నిషేధించింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఆ ఆచారం చట్టవిరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి మహిళలకు ప్రవేశం కల్పించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. 2019 నవంబర్ 14న విచారణ చేపట్టిన అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణను చేపట్టింది. ఈనెల 22 వరకు రోజువారి విచారణ జరగనుంది.

ఈ ధర్మాసనంలో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది.

## సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం రాజ్యాంగ బద్ధంగా పోరాటం

అర్పించారు. అనంతరం తిరుపతి పాత్రికేయులతో మాట్లాడుతూ తాను జనజీవన స్రవంతిలో కలిసిన తరువాత మొదటిసారిగా సొంత ఇంటికి రావడం ఆనందంగా వుందన్నారు. తాను ఉద్యమబాటలో వెళ్లాక తిరిగి మళ్లీ సొంత ఇంటికి వస్తానని కలలో కూడా అనుకోలేదని అన్నారు. తనను కలవడానికి చిననాటి మిత్రులు బంధువులు రావడంతో సంతోషం వ్యక్తంచేశారు.

ప్రస్తుతం తాను తన బంధుమిత్రులను, చిననాటి స్నేహితులను కలవడానికి వచ్చానని ఇకపై తన వ్యక్తిగత జీవితానికే పరిమితం కాకుండా సామాజిక ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం తాను అప్పట్లో ఎలా పోరాడనో, ఇప్పటికి అదే లక్ష్యం తో ఉంటానని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో ఉంటు ప్రజల సమస్యల పరిష్కరం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నా: కేటీఆర్‌తో భేటీ అనంతరం జీవన్ రెడ్డి

తాను బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నానని జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి ప్రకటించారు. శేషజీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తు కోసం కూడా పాటుపడవచ్చని పేర్కొన్నారు. అంతకుముందు, జగిత్యాలలో జీవన్ రెడ్డిని బీర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. హైదరాబాద్ నుంచి జగిత్యాలకు చేరుకున్న కేటీఆర్... జీవన్ రెడ్డితో ఆయన నివాసంలో గంటకు పైగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ వెంట ఎల్. రమణ, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## తమ మంత్రి కంపెనీలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రే చెప్పారు: హరీశ్ రావు

తమ మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని తమ అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుమతులు లేకుండానే నడుపుతున్నారని రాఘవ కన్ స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. పొంగులేటికి చెందిన ఈ కంపెనీలో అవినీతి జరిగిందని సీఎం చెప్పడం, అధికారులు నోటీసులు ఇవ్వడం తప్పా లేక తన కంపెనీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు. నాలుగు శాఖలకు చెందిన అధికారులు ఈ కంపెనీకి మూడుసార్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తన కంపెనీ విషయంలో ముఖ్యమంత్రి తప్పు చెప్పారని సభలోనే పొంగులేటి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆయన పొంగులేటి కాదని, పొంగు'లూటీ' అని ఎద్దేవా చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారం గురించి మాట్లాడుతూ, రెండున్నరేళ్లుగా ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. అది ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తోందని నిలదీశారు. హైడ్రా కేవలం పేదల ఇళ్ల పైకి మాత్రమే వెళుతుందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్



నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు. నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక. ఎయిడ్స్,హెచ్.ఐ.వి పైన అవగాహన




### ర్యాలీలో వైద్యులతో కలసి పాల్గొన్న -- కొప్పుల నర్సింహ్మా రెడ్డి..

ఎల్బీనగర్, మన్సురాబాద్, ఏప్రిల్ 09,తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్. మన్సూరాబాద్ డివిజన్,హయత్ నగర్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ఉ ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు గురువారం హయత్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సి హెచ్ సి) ఆధ్వర్యంలో ఎయిడ్స్/ హెచ్ఐవి పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ మండల కార్యాలయ ఆవరణం నుండి ప్రారంభమై జాతీయ రహదారి మీదుగా కుంట్లూర్ రోడ్ మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ...హెచ్ఐవి/ఎయిడ్స్ వంటి వ్యాధులపై సరైన అవగాహన లేకపోవడం వల్ల సమాజంలో అనవసరమైన భయాలు, అపోహలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అన్న విషయాలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, హెచ్ఐవి బాధితులను సమాజం దూరం పెట్టకుండా, వారికి మానసికంగా మరియు సామాజికంగా తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు వైద్యాధికారి డా. పాపారావు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సి హెచ్ సి సూపరింటెండెంట్ డా.రవీందర్, ఇబ్రహీంపట్నం డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.లక్ష్మీ ప్రసన్న, డా.పురుషోత్తం, టీ.బి మెడికల్ ఆఫీసర్,డా.ఆయేషా అబ్దుల్లాపూర్మెట్ మెడికల్ ఆఫీసర్,డా. ప్రియాంక ,దిశా సిబ్బంది నరేందర్,రమేష్,టీబీ సిబ్బంది శ్రీనివాస్,విల్సన్, శ్రీరాములు,ఐసిటిసి సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశాలు, హెచ్ఐవి పై పనిచేస్తున్న ఎన్జీవోలు,నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు మరియు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష





హైదాబాద్, ఏప్రిల్ 9 : రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై నేడు సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు

# పాఠశాలలో విద్యా ప్రమాణాలపెం పుపై ప్రత్యేక దృష్టి సారించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన ఆహారం అందించాలి.

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**గురువారం భువనగిరి పట్టణంలో ని హనుమాన్ వాడ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెం టర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శిం చిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠ శాలలో అందిస్తున్న మౌలిక వస తులు,బోధన విధానం,ఉపాధ్యా యుల హాజరు,తరగతి గదులను, డార్మెటరీ హాల్ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ... ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికర మైన భోజనం అందిస్తున్నారా లే దా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని ఆరా తీశా రు.అలాగే భోజన శాలను పరిశీ లించి,ఆహారం నాణ్యత,వంటశా ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని సూచించారు. ప్రధానంగా నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి,సరుకులు,బియ్యం తదితరాలను తనిఖీ చేసి,గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. పాఠశాల లోని పరిసర ప్రాంతాలు పరిశీలిస్తూ పరిసరాలు,తాగునీరు మరుగుదొడ్లు,మూత్రశాలలు ఎప్ప టికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నా రు.అలాగే విద్యార్థులలో పారిశ్యాం శాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాల ని సూచించారు.పట్టుదలతో కష్ట పడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో హె ల్త్ అవేర్నెస్ వీక్ సందర్భంగా ఎయి డ్స్ పై అవగాహన కార్యక్రమం.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** పట్టణంలోని ప్రజా పాలనలో భా గంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో హెల్త్ అవేర్నెస్ వీక్ సందర్భం గా ఎయిడ్స్ పై అవగాహన కల్పిం చే ర్యాలీను మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ... ప్రజలు ఎయిడ్స్ పై పూర్తి అవగా హనతో ఉండాలని,వైద్య పరీక్షలు చేయించుకోవాలని,నివారణ మా ర్గాలపై అవగాహన పెంచుకోవాల ని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వైద్యం కొర కు బడ్జెట్లో కేటాయించడం జరి గిందని,భువనగిరి ఎమ్మెల్యే కుం భం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలను అందించే లాకృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిహెచ్ యం ఒ డాక్టర్ మనోహర్, ప్రోగ్రాం ఇంచార్జ్ డాక్టర్ వంశీకృష్ణ,ప్రభుత్వ వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నా రు.

## కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 32 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా; జూ× అగ్ర నాయకులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి సంద ర్భంగా భువనగిరిలోని జూ× జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, ఘా×ఖజ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,నాయకులు వల్దస్ నరసింహ,ఎడ్ల వెంకటేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.



**ఎల్.బి.నగర్,హస్తినాపురం, ఏప్రిల్ 09, తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**హస్తినాపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సౌత్ నందు శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి 14వ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

## గౌతమ్ ఆరోపణలపై గిరిజనుల ఆగ్రహం ఉ ఆధారాలు చూపాలని డిమాండ్.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్09 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** పెద్దమ్మ తండా వాసి,మండల బీజేపీ ఉపాధ్యక్షుడు నేనావాత్ రూప్సింగ్ పై గ్రీన్ హోమ్ సంస్థ ప్రతినిధి అని చెప్పుకుంటున్న గౌతమ్ చేసిన ఆరోపణలను పెద్దమ్మ తండా గిరిజనులు తీవ్రంగా ఖండించారు.డబ్బు కోసం కక్కుర్తి పడుతున్నారంటూ గిరిజనులపై చేసిన వ్యాఖ్యలు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గౌతమ్‌కు సవాల్ మీ వద్ద నిజమైన ఆధారాలు ఉంటే, పెద్దమ్మ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కింది సర్వే నంబర్లకు సంబంధించి:170, 172, 173, 174, 191, 195, 196, 197, 198, 200, 134, 135గ్రీన్ హోమ్ వెంచర్‌లోని 10% ల్యాండ్ ( జిపి లేఅవుట్) ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి ఎంత మేరకు రిజిస్ట్రేషన్ జరిగిందో పూర్తి వివరాలతో నిరూపించాలి.24 గంటల గడువు,గౌతమ్ 24 గంటల్లో గ్రామ పంచాయతీకి హాజరై ఆధారాలతో వివరణ ఇవ్వాలని గిరిజనులు డిమాండ్ చేశారు.లేకపోతే చర్యలువివరణ ఇవ్వకపోతే:స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయబడుతుందిగిరిజనుల అవమానంపై సెంట్రల్ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయబడుతుంది.గిరిజనుల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు.

### సోహిత్ మరియు తేజస్విన్లకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



(తెహెల్కా) హైదరాబాద్ న్యూస్ ఏప్రిల్ 10: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం, ఏప్రిల్ 9వ తేదీ గురువారం నాడు ఇస్మార్ట్ శంకర్, భవాని, దంపతుల కుమారులు సోహిత్ మరియు తేజస్విన్‌లా జన్మదిన వేడుకలు వారి స్వగృహం నందు, చిన్నారుల సందడి మధ్య ఈ వేడుకలు అత్యంత ఘనంగా మరియు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో సోహిత్ మరియు తేజస్విన్‌లకు చిన్నారులు కేక్ చేపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకిత్, అక్షిత చిన్నారుల సందడి మధ్య, ప్రియమైన సోహిత్ మరియు తేజస్విన్‌ల జన్మదిన శుభాకాంక్షలతో వేడుకలు ఎంతో ఆనందంగా సాగాయి. బహుమతులు, కేక్ కటింగ్, ఆటపాటలతో చిన్నారుల సంతోషం, సందడి అందరినీ అలరించాయి. ఈ చిట్టిపొట్టి చిన్నారుల చిరునవ్వులు, సోహిత్ మరియు తేజస్విన్‌ల ఆశీర్వాదాలు పుట్టినరోజును మరింత ప్రత్యేకం చేశాయి.

## మెగా అభిమానులందరికీ స్వాగతం




మెగా ఫ్యామిలీ సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేస్తున్న సందర్భంగా

హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం

మెగా అభిమానులందరికీ స్వాగతం

తేదీ: 10వ తారీకు, శుక్రవారం సమయం & కార్యక్రమ వివరాలు:

ఉదయం 10:00 గంటలకుమున్నూరు కాపు సత్ర భవనం చేరుకుంటారు

10:30 గంటలకుమున్నూరు కాపు సత్ర భవనం నుండి

శ్రీ బీమేశ్వర ఆలయం కు చేరుకొనిస్వామివారికి ప్రత్యేక పూజలు,

అభిషేకాలు, దర్శనం నిర్వహించుకుంటారు

11:30 గంటలకుఅక్కడి నుండి బయలుదేరి కొండగట్టు చేరుకొని

ఆంజనేయ స్వామి ఆలయం లో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు

అనంతరంహైదరాబాద్‌కు ప్రయాణం అవుతారు ఈ సందర్భంగా మెగా

అభిమానులందరూ భారీ సంఖ్యలో హాజరైసాయి దుర్గ తేజ్ గారికి ఘన

స్వాగతం పలకవలసిందిగా మనవి

డా. కొండ దేవయ్య పటేల్ వేములవాడ

## శ్రీమఠం లో గురువారం పూజలు



**మంత్రాలయం తెహెల్కా న్యూస్:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర మఠంలో చైత్రమాసం గురువారం సందర్భంగా శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో విశేషంగా పూజలను నిర్వహించారు. ముందుగా శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావనంకు ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చనాల నడుమ, పాలు, పెరుగు, తేనె కొబ్బరి నీరు వంటి వివిధ రకాల పళ్ళ రసాల ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకంను నిర్వహించి, దూప దీప నివేదనలు సమర్పించారు.అనంతరం సంస్థాన పూజల్లో భాగంగా పూర్ణ బోధ మండపంలో శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ, శ్రీ మూలరాముల విగ్రహాలకు విశేష పూజలను నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మోటారు బిగించి నీళ్లిచ్చిన 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**ఎన్నికల ప్రచార సమయంలో తన దృష్టికి వచ్చిన నీటి సమస్య పరి ష్కా రానికై మోటార్లు పెట్టించి వార్డు లో నీటి సమస్య లేకుండా చేస్తాన ని ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా మార్చి 11వ తేదీన గౌరవ మునిసిపల్ చైర్ ప ర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి కి 2 మో టార్లు కావాలని వినతిపత్రం ఇచ్చి ఆరోజు నుండి రోజు అధికారుల ను సంప్రదిస్తూ రావడం జరిగింది. దాని ఫలితంగా ఈరోజు మున్సిప ల్ సాధారణ నిధుల నుండి సు మారు 60 వేల రూపాయలతో ఇందిరానగర్,న్యూ రామ్ నగర్ మధ్యలో ఒక మోటారు బిగించి నీళ్లు వదలడం జరిగింది. దీనితో వేసవి కాలంలో నీటి సమ స్య రాకుండా ఉంటుందని స్థానికు లు హర్షం వ్యక్తం చేయడం జరిగిం ది. వార్డు ప్రజల తరపున కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, మునిసిపల్ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్, అధికారులకు ధన్యవాదాలు తెల పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాలిగాం శివ, సల్ల యాదగిరి,కోళ్ల ప్రవీణ్,బుష పాక సంతోష్,మునిసిపల్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# శిశు ఆరోగ్యానికి తల్లిపాలే మేలు - ఐసిడిఎస్ శాంతిశ్రీ సూచనలు .



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్09 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం,పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని తుక్కుగూడ సెక్టార్ మంకల్ గ్రామంలో సిడిపిఓ శాంతిశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రెండవ నెల బాలింతల గృహ సందర్శన చేపట్టి,మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే మురుపాలు పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఇతర ద్రవాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లిపాలలో శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి పెంపుకు కావలసిన అన్ని గుణాలు ఉన్నాయని తెలిపారు.ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ప్రారంభించాలనే విషయాన్ని వివరించారు.గర్భిణీలు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని,కుటుంబ సభ్యుల సహకారం అవసరమని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకుని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గర్భధారణ సమయంలో ప్రతినెల బరువు పెరుగుదల,ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, శిశువుకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు.9వ నెలలో విటమిన్-ఏ ఇవ్వడం, ఆపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అలివేలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్లు వెంకటేశ్వరి, నిర్మలతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగంతో డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదాలకు కారణం





హైదరాబాద్, ఏప్రిల్ 9: 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగంతో డ్రైవింగ్ చేయడమే ఈ ప్రమాదాలకు కారణమని ఆయన పేర్కొన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్లు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిష్కారాలను కనుగోనాలని ఆయన ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, వారాంతర "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత రహదారులను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సిఎస్ పేర్కొన్నారు.

రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సాధారణ కార్యక్రమం కాదని, ఇది పలు శాఖల సమన్వయంతో కూడిన సమగ్ర చర్య అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా పాదచారులు , ద్విచక్ర వాహనదారులే బాధితులవుతున్నారని, దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు కూడా తెలిపారు.

**కార్యక్రమ షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:**

ఏప్రిల్ 13: గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.

ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డు భద్రత ప్రమాణం చేయించడం.

ఏప్రిల్ 15: "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" ఉ నాలుగేళ్లకు పైబడిన పిల్లలకు సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు.

ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ఉ హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే సోషల్ మీడియాలో అవగాహన సందేశాలు, ఫోటోలు పంచుకోవడం.

ఏప్రిల్ 17: ప్రమాదాల అనంతరం తక్షణ సహాయం మెరుగుపరచడానికి "గోల్డెన్ అవర్" అత్యవసర స్పందన శిక్షణ కార్యక్రమాలు.

ఏప్రిల్ 18: ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు ఉ ప్రవర్తనా మార్పు, ట్రాఫిక్ నియమాల పాటించడంపై దృష్టి.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, సిఐపిఆర్ ప్రియాంక, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు మరియు పోలీస్ కమిషనర్లు పాల్గొన్నారు.

# పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ తనిఖీ - నేరాలపై కఠిన చర్యలకు డీసీపీ రాజేష్ ఆదేశాలు



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్09 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)బి.రాజేష్ ఈరోజు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు మరియు పోలీస్ స్టేషన్ పనితీరును సమగ్రంగా సమీక్షించారు.స్టేషన్‌లో నమోదైన ఆస్తి నేరాలు,తీవ్రమైన నేరాలు (ఘోర నేరాలు) మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను పరిశీలించి,దర్యాప్తు పురోగతిపై అధికారులతో చర్చించారు.ముఖ్యమైన కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని,సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యతను మెరుగుపరచాలని దర్యాప్తు అధికారులకు ఆదేశించారు.రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు మరియు పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెట్రోలింగ్ వాహనాల పనితీరు,డయల్-100 కాల్స్‌కు వేగవంతమైన స్పందన,నైట్ పెట్రోలింగ్ మరియు బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ,ప్రజల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించాలని,బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.విధుల నిర్వహణలో క్రమశిక్షణ,జవాబుదారీతనం పాటించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీ నారాయణ రెడ్డి,సబ్ ఇన్‌స్పెక్టర్లు దయాకర్ రెడ్డి,లక్ష్మయ్య, ఫైసల్ అహ్మద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం... ఏడుగురు విద్యార్థుల సస్పెన్షన్




జూనియర్ విద్యార్థులను వేధించినట్లు రుజువు కావడంతో వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో ఏడుగురు థర్డ్ ఇయర్ ఎంబీబీఎస్ విద్యార్థులపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంది. వారిని ఆరు నెలల పాటు క్లాసుల నుంచి సస్పెండ్ చేయడంతో పాటు, కోర్సు పూర్తయ్యేంత వరకు హాస్టల్ నుంచి శాశ్వతంగా బహిష్కరించింది. ఈ మేరకు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.. కొందరు సెకండ్ ఇయర్ విద్యార్థులు తమ సీనియర్ల గురించి వాట్సాప్ గ్రూప్‌లో కొన్ని కామెంట్లు చేశారు. ఇది తెలుసుకున్న సీనియర్లు ఆగ్రహంతో జూనియర్లను హాస్టల్ టెర్రస్‌పైకి పిలిపించారు. వారిని మోకాళ్లపై నిలబెట్టి క్షమాపణ చెప్పించారు. ఈ ఘటనను కొందరు జూనియర్లు తమ ఫోన్లలో రహస్యంగా వీడియో తీశారు.అనంతరం, నేరుగా వీడియో ఆధారాలతో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్ఎంసీ, విచారణ జరపాలని రాష్ట్ర వైద్య విద్య డైరెక్టరేట్ (డీఎంఈ)ను ఆదేశించింది. డీఎంఈ ఆదేశాలతో కేఎంసీ ప్రిన్సిపాల్, యాంటీ ర్యాగింగ్ కమిటీతో విచారణ చేపట్టారు. రెండు రోజుల పాటు విచారణ జరిపిన కమిటీ, ర్యాగింగ్ జరిగినట్లు నిర్ధారించి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య ఏడుగురు విద్యార్థులపై సస్పెన్షన్ వేటు వేశారు.

తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం
శుక్రవారం10 ఏప్రిల్ 2026

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# వ్యాపారం

## ఏఐ యుగంలో మంచి ఆదాయం ఇచ్చే సూపర్ బిజినెస్! పెట్టుబడి అవసరమే



నేటి డిజిటల్ యుగంలో, తక్కువ పెట్టుబడితో ఌ× ఆధారిత కంటెంట్ సర్వీసెస్ వ్యాపారం భారీ లాభాలను అందిస్తోంది. చిన్న కంపెనీలు, క్రియేటర్లకు టూల్స్ సహాయంతో కంటెంట్ రూపొందించవచ్చు. ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ ఉంటే చాలు. నాణ్యత, కస్టమర్ సంతృప్తితో ఈ డిజిటల్ వ్యాపారంలో విజయం సాధించవచ్చు.నేటి వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో తక్కువ పెట్టుబడితో ప్రారంభించి మంచి లాభాలను అందించే వ్యాపారాలపై ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా ఌ× ఆధారిత సేవలతో కొత్త అవకాశాలు విస్తృతంగా అందుబాటులోకి వస్తున్నాయి. అలాంటి వ్యాపారాల్లో "ఏఐ కంటెంట్ సర్వీసెస్ బిజినెస్" ఒకటి వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ వ్యాపారంలో ప్రధానంగా చిన్న కంపెనీలు, యూట్యూబ్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు కంటెంట్ తయారు చేసి ఇవ్వడం జరుగుతుంది. బ్లాగులు, సోషల్ మీడియా పోస్టులు, వీడియో స్క్రిప్టులు, ప్రకటనల కాపీలు వంటి సేవలకు భారీ డిమాండ్ ఉంది.ఇందులో ప్రత్యేకత ఏమిటంటే, మీరు స్వయంగా పెద్ద టీమ్ లేకుండానే, ఏఐ టూల్స్ సహాయంతో వేగంగా, సమర్థవంతంగా కంటెంట్ రూపొందించవచ్చు. ఈ వ్యాపారం ప్రారంభించడానికి పెద్ద పెట్టుబడి అవసరం లేదు. ఒక ల్యాప్‌టాప్, మంచి ఇంటర్నెట్ కనెక్షన్, కొద్దిపాటి సబ్‌స్క్రిప్షన్ ఖర్చుతో పని మొదలుపెట్టవచ్చు. ప్రారంభ దశలో ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు సరిపోతారు. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించుకుంటూ, తరువాత టీమ్‌ను పెంచుకోవచ్చు.ఆదాయం విషయానికి వస్తే ఒక్కో ప్రాజెక్ట్‌కు రూ.1,000 నుంచి రూ.10,000 వరకు ఛార్జ్ చేయవచ్చు. నెలకు 15-20 ప్రాజెక్టులు పూర్తి చేస్తే, స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. ప్రత్యేక నైపుణ్యాలు పెంచుకుంటే, అంతర్జాతీయ క్లయింట్లతో పని చేసి మరింత ఆదాయం సంపాదించవచ్చు. అయితే ఈ రంగంలో పోటీ కూడా పెరుగుతోంది. కాబట్టి నాణ్యమైన కంటెంట్, సమయానికి డెలివరీ, కస్టమర్ సంతృప్తి వంటి అంశాలపై దృష్టి పెట్టడం అవసరం. మొత్తం మీద ఏఐ ఆధారిత కంటెంట్ సేవలు తక్కువ పెట్టుబడి, తక్కువ మానవ వనరులతో ప్రారంభించగల, భవిష్యత్తులో విస్తరించే మంచి డిజిటల్ వ్యాపారంగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రూ.598 కోట్లు.. ఇస్త్రీ చేసుకునే వ్యక్తికి ఐటీ నోటీసులు! అసలు మ్యాటర్ ఏంటంటే..?





రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి వెలుగులోకి వచ్చిన ఓ షాకింగ్ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణ ఇస్త్రీ మనిషి జితేంద్ర కుమార్‌కు రూ.598 కోట్ల లావాదేవీలపై ఐటీ నోటీసు వచ్చింది. రెండేళ్ల క్రితం పోయిన తన పాన్ కార్డును దుర్వినియోగం చేసి ఎవరో జీఎస్టీ రిజిస్ట్రేషన్ ద్వారా మోసం చేశారని తేలింది.రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి వెలుగులోకి వచ్చిన ఒక ఆశ్చర్యకర ఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా బట్టలు ఇస్త్రీ చేసి జీవనం సాగించే జితేంద్ర కుమార్ అనే వ్యక్తి పేరుతో రూ.598 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించి ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేయడం తీవ్ర సంచలనం రేపింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో వైరల్ అయిన వీడియో ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఏచీవఞరాశ్రీస్త్రవఎతీఖు×చీణ చేసిన పోస్టు ద్వారా ఈ కేసు ప్రజల దృష్టిని ఆకర్షించింది. వీడియోలో జితేంద్ర తన పరిస్థితిని వివరిస్తూ, తనకు ఎలాంటి భారీ వ్యాపారాలు లేదా లావాదేవీలతో సంబంధం లేదని స్పష్టం చేశాడు.

తన పాన్ కార్డు రెండేళ్ల క్రితం పోయిందని, అదే సమయంలో ఎవరో అతని వివరాలను దుర్వినియోగం చేసి జీఎస్టీ రిజిస్ట్రేషన్ తీసుకుని సూరత్ లో ఒక సంస్థ ప్రారంభించినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమ వ్యవహారాల వల్లే అతని పేరుతో కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఈ విషయంపై షో-కాజ్ నోటీసు జారీ చేయగా, సంబంధిత బ్యాంకు మేనేజర్‌కూ నోటీసులు పంపినట్లు సమాచారం. జితేంద్ర మాత్రం తాను అమాయకుడినని, గత కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్లు, న్యాయవాదుల వద్ద తిరుగుతున్నానని వేదన వ్యక్తం చేశాడు. ఈ ఒత్తిడితో పని కూడా చేయలేకపోతున్నాను అని అతను తెలిపాడు.జితేంద్ర తరఫు న్యాయవాది రాకేష్ థాడా గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కేసులో పాలి కి చెందిన ఒక వ్యాపారవేత్త పాత్రపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటన బయటపడిన తర్వాత నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఌూాలు, ఖ్జ ప్రక్రియలు ఎలా దాటేశారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ ప్రజల వ్యక్తిగత వివరాలు ఎంత సులభంగా దుర్వినియోగం అవుతున్నాయో ఈ ఘటన మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ సంఘటన పాన్ కార్డు భద్రత, డిజిటల్ ఫ్రాడ్‌లపై అప్రమత్తత అవసరాన్ని స్పష్టంగా సూచిస్తోంది.

# క్రీడలు

## బాక్సర్ల పసిడి పంచ్.. మీనాక్షి, ప్రీతి, అరుంధతి, ప్రియాకు స్వర్ణం



చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు పతకాల పంట పండించారు. గురువారం ఫైనల్ బరిలో నిలిచిన ఆరుగురిలో ఏకంగా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలతో సత్తాచాటారు. ఉలన్‌బాతర్ (మంగోలియా) : ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు పతకాల పంట పండించారు. గురువారం ఫైనల్ బరిలో నిలిచిన ఆరుగురిలో ఏకంగా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలతో సత్తాచాటారు. మీనాక్షి హుడా (48 కిలోలు), ప్రీతి పవార్ (54 కి.), ప్రియా గంఘాస్ (60 కి.), అరుంధతి చౌదరి (70 కి.) పసిడి పంచ్‌లు విసరగా అల్ఫియా (80+ కి.), జైస్మీన్ లంబొరియా (57 కి.) ఫైనల్‌లో ఓడినా రజతాలు గెలుచుకున్నారు.గురువారం తొలి పోరులో మీనాక్షి తన జోరును కొనసాగిస్తూ 5-0తో నొముందరి అమగలన్ (మంగోలియా)ను చిత్తు చేసింది. ఆ తర్వాత ప్రీతి సైతం అదే దూకుడుతో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత హువాంగ్ సియావొ-వెన్ (చైనీస్ తైపీ)పై గెలిచి పసిడి సంబురాన్ని డబుల్ చేసింది. ఆ ఇద్దరి బాటలోనే నడిచిన ప్రియా.. 3-0తో వొన్ ఉన్-గ్యాంగ్ (ఉత్తర కొరియా)ను ఓడించగా అరుంధతి 4-1తో కజకిస్థాన్ బాక్సర్ సీడిష్‌పై నెగ్గింది.ఇదిలాఉండగా టోర్నీ ఆసాంతం రాణించిన జైస్మీన్ ఫైనల్‌లో 0-5తో పుత్రివి (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి పాలవ్వగా అల్ఫియా.. 0-5తో ఇస్లాంబెకొవ(కజికిస్థాన్) సైతం పరాజయం చవిచూసింది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలు, 4 కాంస్యాలతో మొత్తం పది పతకాలు సాధించింది. పురుషుల విభాగంలో విశ్వనాథ్ (48 కి.), సచిన్ (60 కి.) శుక్రవారం తమ ఫైనల్స్ మ్యాచ్‌లు ఆడనున్నారు.

## వారెవ్వా ముకుల్.. ఉత్కంఠ పోరులో లక్నోకు విజయం



ఐపీఎల్‌లో ఢిల్లీ, గుజరాత్ మధ్య హోరాహోరీ పోరు మరువకముందే మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆఖరి బంతి వరకూ ఉత్కంఠ రేగిన మ్యాచ్‌లో లక్నోనే విజయం వరించింది. కోల్‌కతా : ఐపీఎల్‌లో ఢిల్లీ, గుజరాత్ మధ్య హోరాహోరీ పోరు మరువకముందే మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆఖరి బంతి వరకూ ఉత్కంఠ రేగిన మ్యాచ్‌లో లక్నోనే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఒకదశలో 128/7తో ఉన్న ఎల్ఎస్‌జీని ముకుల్ చౌదరి (27 బంతుల్లో 54 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సులు) అసాధారణంగా పోరాడి ఒంటిచేత్తో గెలిపించాడు. అయూశ్ బదోని(34 బంతులో 54,7 ఫోర్లు 2సిక్సులు) కూడా లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. మొదట లక్నో ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్‌కు వచ్చిన కేకేఆర్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 181 రన్స్ చేసింది. ఈ సీజన్ ఆరంభం నుంచి నిలకడగా ఆడుతున్న అంగ్‌క్రిష్ రఘువంశీ (33 బంతుల్లో 45, 5 ఫోర్లు, 2 సిక్సులు), కెప్టెన్ అజింక్యా రహానే (24 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్సులు) ఆరంభంలో మెరుపులు మెరిపించగా ఆఖర్లో పావెల్ (24 బంతుల్లో 39 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సులు), కామెరూన్ గ్రీన్ (24 బంతుల్లో 32 నాటౌట్, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించి ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే స్కోరును ఉంచగలిగారు.

### హీరో ముకుల్

ఛేదనలో లక్నో దూకుడుగానే ఆడినా ఇంపాక్ట్ సబ్ వైభవ్ ఐదో ఓవర్లో ఓపెనర్లు మార్క్మ్ (22), మిచెల్ మార్ష్ (15)ను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు. పంత్ (10), పూరన్ (13) సైతం విఫలమైనా ఇంపాక్ట్ ప్లేయర్ బదోని పోరాడాడు. పంత్‌తో కలిసిమూడో వికెట్ 31రన్స్ జత చేసిన అతడు.. పూరన్‌తో 22 పరుగులు జోడించాడు. ఒకపక్క వికెట్లు పడుతున్నా బదోని ఏకాగ్రత చెదరకుండా ఆడి ఆ జట్టును విజయం దిశగా నడిపించాడు. అయితే హాఫ్‌సెంచరీ తర్వాత బదోనిని అనుకుల్ రాయ్ ఔట్ చేయగా నరైన్.. షమీ (1) ని వెనక్కి పంపాడు. ఈ క్రమంలో లక్నో విజయానికి 4 ఓవర్లలో 54 పరుగులు అవసరమవగా ముకుల్ అద్భుతమే చేశాడు. అరోరా బౌలింగ్‌లో 4, 6 బాదిన అతడు.. కార్తీక్ ఓవర్లో రెండు సిక్సులుకొట్టాడు. గ్రీన్ 19వ ఓవర్లోనూ రెండు సిక్సులు, ఫోర్‌తో రెచ్చిపోవడంతో లక్నోగెలుపు సమీకరణం 6 బంతుల్లో 14కు మారింది. అరోరా వేసిన చివరి ఓవర్లో రెండు సిక్సులు కొట్టిన అతడు..లాస్ట్ బాల్‌కు సింగిల్ తీసి లక్నోకు ఉత్కంఠవిజయాన్ని అందించాడు.

### సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా: 20 ఓవర్లకు 181/4 (రఘువంశీ 45, రహానే 41, దిగ్వేశ్ 1/25, సిద్ధార్థ్ 1/34);

లక్నో: 20 ఓవర్లకు 182/7 (ముకుల్ 54లి, బదోని 54, అనుకుల్ 2/32, వైభవ్ 2/38)

# రైతులు, హార్వెస్టర్లు నడిపేవాళ్లు జర జాగ్రత్త !!



అంతటా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యాసంగిలో సాగుచేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు.ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోతలు గంటల్లోనే పూర్తవుతున్నాయి. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పంట కోసే సమయంలో రైతులు, యజమానులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్రాల ద్వారా పని సులవుగా పూర్తవుతున్నా, పనులు చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాలు స్తంభవించే అవకాశాలు ఉన్నాయి. పంట కోసే సమయంలో పొలాల్లో విద్యుత్ లైన్లు ఉంటాయి. హార్వెస్టర్లకు ఆ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ట్రాక్టర్లలో ధాన్యం తీసుకెళ్లే సమయంలో, గడ్డి కట్టలు తరలించేటప్పుడు విద్యుత్ తీగలు తగిలేఅవకాశం ఉంది. అజాగ్రత్తగా ఉంటే వాహనాలతో పాటు ప్రాణాలకు ప్రమాదం తప్పదని అధికారులు సూచిస్తున్నారు.

**యజమానులు, డ్రైవర్లు జర భద్రం..**

యజమానులు హార్వెస్టర్ నడిపే డ్రైవర్, సహాయకుడిపై మొత్తం భారం వేసే ఉండవద్దు.

కోతకు పొలంలోకి వెళ్లేటప్పుడు ఇరువైపులా దారి సక్రమంగా ఉందా లేదా అనేది చూసుకోవాలి.

పొలాల్లో చేతికందే ఎత్తులో చాలాచోట్ల విద్యుత్ తీగలు ఉంటాయి.ముందుగానే గమనించి జాగ్రత్తలు పాటించాలి.

విద్యుత్ స్తంభాలకు దూరం నుంచి హార్వెస్టర్‌ను నడపాలి

పొలంలో విద్యుత్ తీగలు ఉంటే ముందుగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి కోత పూర్తయ్యే వరకు సరఫరా నిలిపి వేయించాలి.

**రైతులు జాగ్రత్తలు పాటించాలి..**

ప్రమాదాలు జరగకుండా వరికోత మిషన్‌కు దాదాపు మీటరు దూరంగా ఉండి వరి దుబ్బులను మిషన్‌లో వేయాలి.

వరి కోత మిషన్ నడుస్తున్నప్పుడు దూరంగా ఉండాలి. దాని నుంచి గడ్డి వేగంతో వస్తుంది. వరికోత మిషన్ ఎత్తులో ఉండడం ద్వారా దాని చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలు చూడడం కష్టంగా ఉంటుంది. హార్వెస్టర్ నడిచే పరిసర ప్రాంతాలకు దూరంగా ఉండడం ఉత్తమం, ప్రమాదాలకు గురి కాకుండా ఉంటుంది.

**విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి..**

వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. హార్వెస్టర్ యజమానులు చాలా జాగ్రత్తలు పాటించాలి. పొలంలో కోతల సమయంలో విద్యుత్ వైర్లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. హార్వెస్టర్ ఎత్తుగా ఉండడంతో వరికోసే సమయంలో విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. ట్రాక్టరులో ధాన్యం, వరి మోపులు తీసుకెళ్లేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. పంట పొలల్లో పని చేస్తున్నప్పుడు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం అందిస్తే వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తాం. ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి..**

కూలీల కొరతతో రైతులు యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. హార్వెస్టర్లతో నూర్పిళ్లు వేగంగా పూర్తవుతున్నాయి. యంత్రాలతో సమయం ఆదా అవుతున్నది. కానీ, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలకు చోటు ఇచ్చిన వాళ్లు అవుతారు.

కొన్నిచోట్ల భూమి తడిగా ఉండడంతో పొలం కోసే సమయంలో వరి కోత యంత్రాలు దిగబడే అవకాశం ఉంటుంది. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. చేతులతో వరి దుబ్బులు వేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలి.

# వేసవి అల్లం సాగుకు సమయమిదే.!



వాణిజ్య సరళిలో సాగు చేస్తున్న పంటలకు ప్రస్తుతం మంచి ఆదరణ లభిస్తోంది. ప్రధానంగా సుగంధ ద్రవ్య పంటైన అల్లం సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందుతున్నారు. కొందరు రైతులు కాలానుగుణంగా మంచి విత్తనాలు ఎంచుకొని లాభాలు పొందుతుంటే.. మరికొందరు రైతులు మాత్రం అంతగా రాణించలేకపోతున్నారు.అల్లం పంటను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో అధికంగా సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వేసవి పంటగా సాగు చేయాలనుకుంటున్న రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

నీటి వనరులు పుష్కలంగా ఉన్న రైతులు కాలంతో సంబంధం లేకుండా ఈ అల్లం సాగు చేయవచ్చు. వేడి, తేమతో కూడిన వాతావరణంలో అల్లం బాగా పెరుగుతుంది. ఈ సాగుకు 19-28డిగ్రీల ఉష్ణోగ్రత, ఎర్ర గరప నేలలు, రేగడి నేలలు అనుకూలంగా ఉంటాయి. బంకమట్టి నేలలో సాగు చేస్తే తెగుళ్ల సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది.

అల్లాన్ని ఏప్రిల్ 2 వ వారం నుంచి మే నెల చివరి వరకూ విత్తుకోవచ్చు. ఈ దుంపలను విత్తుకోవడానికి ముందు నేల తడిగా ఉండేలా చూడాలి.. విత్తుకోవడం ఆలస్యమైతే దుంప కుళ్లు తెగులు ఆశించే ప్రమాదముంది. దాదాపు ఎకరా భూమిలో క్వింటా వరకు విత్తనం అవసరం పడుతుంది. మెట్ట ప్రాంతాల్లో దాదాపు 700 కిలోల వరకు సరిపోతుంది. అది కూడా విత్తుకునే దూరాన్ని బట్టి, విత్తన మోతాదు ఆధారపడి ఉంటుంది. మీరు ఉపయోగించే విత్తన దుంప కూడా ఎలాంటి తెగులు లేకుండా ఉండేటట్లు చూడాలి.

ప్రధాన క్షేత్రంలో నాటుకునే ప్రతీ దుంప మొలక వచ్చి ఉండాలి. అది కూడా వరుసల మధ్య 1.5 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. మొక్కల మధ్య కాస్త తక్కువ తేడాతో నాటుకుంటే ఎక్కువ దిగుబడి రావడానికి ఆస్కారముంటుంది. ముఖ్యంగా దుంపలు నాటుకునేప్పుడు మొలకెత్తిన భాగంపైకి ఉండేలా చూడటం అవసరం. విత్తన శుద్ధి చేసుకుని దుంపలు విత్తుకుంటే.. వచ్చే తెగుళ్లు, చీడలను కొంత వరకు అరికట్టవచ్చు.

# కూనారం వరి సాగు మెళకువలు

ఎం.టీ.యు 1010ని తల్లిగా ఉపయోగించి రూపొందించిన స్వల్పకాలిక సన్న గింజ రకం కూనారం రైస్ 1 రకం తెలంగాణాలో అధిక ప్రాచుర్యం పొందుతున్న సందర్భంలో చాలా మంది రైతులు దీని సాగు గురించిన సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ప్రకారం ఈ రకం ఎం.టీ.యు 1010 మరియు జె.జి.యల్ 11470ని సంకరణం చేయగా వెలువడినది. ఇది వర్షాకాలం లో దాదాపు 120-125 రోజుల పంటకాలమును కలిగి ఉంటుంది. అదే యాసంగిలో అయితే 130 రోజులు ఉంటుంది. ఇది ఎకరాకు 26-32 క్వింటాళ్ల ఇస్తుంది. ఇంకా అధిక దిగుబడి సాధించడానికి ఈ కింది యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి.

ఎకరాకు 20 కిలోల విత్తనం అవసరమవును.3 గ్రాములు ఒక కిలోకి చొప్పున కార్బెన్డిజిమ్ తో పొడి విత్తన శుద్ధి లేదా 1 గ్రాము లీటరు నీటికి కలుపుకుని అందులో 24 గంటలపాటు మండే కట్టుట వలన తడి విత్తన శుద్ధి అవలంబించవచ్చు. ఒక ఎకరాకు 5 సెంట్ల నారుమడి అవసరమవును అందులో 5 కిలోల యూరియా, 2 కిలోల మ్యురేట్ అఫ్ పోటాష్ తో పాటు 6 కిలోల భాస్వరం వేసుకోవాలి.యాసంగిలో మాత్రం భాస్వరం రెట్టింపు మోతాదులో వేసుకోవలెను. మోగి పురుగు నివారణకు గాను నరు పీకే 7 రోజుల ముందు ఎకరా నారుమడికి 800 గ్రాముల కార్బొఫురన్ 3జి గుళికలు వెదజల్లి నీరు



పెట్టుకోవాలి. నారు 28 రోజులు మించకుండా నాటు వేసుకోవాలి.వయసు మించిన దిగుబడుల పైన దుష్ప్రభావం పడే అవకాశం అధికం. మొత్తం భాస్వరం ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. అలాగే నత్రజని మాత్రం మొత్తం మూడు దఫాలుగా 15 రోజుల విరామంతో చిరుపొట్ట దశకు మునుపే వేసుకోవాలి. పోటాష్ 75% ఆఖరి దుక్కిలో మరో 25% అనుకురా దశలో వేసినట్లయితే గింజ బాగా గట్టిపడి మంచి నాణ్యత గల పంట చేతికి వస్తుంది. యాసంగిలో జింక్ లోపలక్షణాలు అధికంగా కన్పిస్తాయి.దీనికి గాను 20-25కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి, పంట వేసిన తరువాత కనిపించినట్లైతే 2గ్రాముల జింక్ సల్ఫేట్ పంటపైన పిచికారీ చేసుకోవాలి. కలుపు నివారణకు ప్రితిలాక్లోర్ లేదా ప్రేతిలాక్లోర్ంబెన్ సులీఫురం ఈథైల్ 4కిలోల గుళికలు 20కిలోల ఇసుకతో కలిపి చల్లుకోవాలి. నాటిన 20 రోజులలోపు గడ్డి లేదా వెడల్పాకు కలుపు కోసం బిస్ పైరీబాక్ సోడియంను 100మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటికి కలిపి ఎకరాకు పిచికారీ చేసుకోవాలి. మోగి పురుగు ఉధృతి గమనించిన కార్టోప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు ఇసుకతో కలిపి పొలంలో చల్లుకోవాలి అదే చిరుపొట్ట దశలో మాత్రం క్లోరంథ్రానిలిప్రోల్ 60 మిల్లి లీటర్లు పిచికారీ చేసుకోవాలి. సుడి దోమ చిరుపొట్ట నుండి పూత దశ వరకు ఆశిస్తుంది. నివారణకు గాను బుప్రోఫెజిన్ 1. మిల్లి లీటర్లు లేదా పైమెట్రోజెన్ 0.5 గ్రాములు మొక్క మొదలు దగ్గర పడేలా వేసుకోవాలి. బాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు అంకుర దశలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములుం ప్లాంటమైసిన్ 0.3 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలి.పూత దశలో మాత్రం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మాత్రమే పిచికారీ చేసుకోవాలి. పాము పొడ తెగులు ఆశించినపుడు వాల్లిదమైసిన్ 2 గ్రాములు లేదా హెక్సకోనజోల్ 2 గ్రాములు పిచికారీ చేసుకోవాలి.

# మొక్కల ఎదుగుదలలో సల్ఫర్ ప్రాముఖ్యత.!



1. సిస్టీన్, సిస్టయిన్,మెథియోనిన్ అమైనో ఆమ్లాలు, సల్ఫర్ కలిగిన ప్రోటీన్ సంశ్లేషణ కోసం ఇది అవసరం.
2. ఇది అవిసె, సోయాబీన్, వేరుశెనగ మొదలైన పంటలలో నూనె శాతాన్ని పెంచుతుంది.
3. చిక్కుళ్లలో స్థిరీకరణకు ఉపయోగపడే నైట్రోజినేస్ ఎంజైమ్ వ్యవస్థలో భాగం.
4. ఇది థయామిన్ మరియు బయోటిన్ వంటి విటమిన్లు, కో-ఎంజైమ్‌లు మరియు గ్లూటాతియోన్, ఎసిటైల్ కోయెంజ్ (కొవ్వు ఆమ్ల సంశ్లేషణకు పూర్వగామి), ఫెర్డాక్సిన్ వంటి పిగ్మెంట్ల తయారీకి తోడ్పడుతుంది. ఇవి మనకు విటమిన్ ఏ ను అందిస్తాయి.
5. ఇది ఉల్లి, ఆవాలు, క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్ వంటి పంటలలో పాలీసల్ఫైడ్‌ల రూపంలో ఉంటుంది.
6. ఇది పాపైనేస్ మరియు పపైన్ యొక్క సంశ్లేషణ వంటి కొన్ని ప్రొటీయోలైటిక్ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది.
7. డైసల్ఫైడ్ లింకేజీలు ప్రోటీన్ల నిర్మాణంతో సంబంధం కలిగి ఉంటాయి.
8. మొక్కలలో సల్ఫ్హైడ్రైల్ సమూహాలు ఏర్పరిచి శీతాకాలంలో పెరిగిన చలికి నిరోధకతకు ఇస్తుంది.

**మొక్కలలో సల్ఫర్ లోపం యొక్క లక్షణాలు:**

మొక్కలలో సల్ఫర్ 0.1 నుండి 0.4% మధ్య ఉంటుంది. భారతదేశంలో క్షేత్ర స్థాయిలో సల్ఫర్ లోపాల సంభవం ప్రకారం, మరియు తరువాత ఇది నాల్గవ ప్రధాన పోషకంగా వర్ణించబడింది. సల్ఫర్ లోపంతో బాధపడే మొక్కలు మాంసకృత్తులలో నైట్రేట్ మరియు అమైడ్ యొక్క రూపాలలో నాన్-ప్రోటీన్ నైట్రోజన్‌ను పేరుకుపోతాయి. వీటితో మనకు ఎలాంటి ఉపయోగం ఉండదు.

మొక్కలలో నిష్పత్తి 9 నుండి 12 మధ్య సల్ఫర్ స్థిరంగా ఉంటుంది, లోపం లేత ఆకులపై వ్యక్తమవుతుంది.

1.ఆకులలో ఆకుపచ్చ రంగు క్షీణించడం తర్వాత పసుపు భారడం జరుగుతుంది.
2. కాండం పెరుగుదల పరిమితం అవుతుంది.
3. ప్రోటీన్లు మరియు నూనెల సంశ్లేషణ తగ్గవచ్చు.
4. బ్రాసికాలో తక్కువ ఆకులు ఉంది, అవి వంకరగా ఉండటం వలన గుబురుగా కంపించును.
5. పాత ఆకులు ఈనెల మధ్య ప్రదేశాలలో బుడిపెలు ఏర్పడును.
6. పాత ఆకులు నారింజ లేదా ఎర్రటి రంగులకు మారును లేదా ముందుగానే రాలిపోవచ్చు.
7. కాండం మరియు ఆకు ఈనెలు పెళుసుగా మారవచ్చులేదా ఆకులు రాలిపోవచ్చు.

**సల్ఫర్ నిర్వహణ లేదా లోపం కోసం సవరణ చర్యలు:**

క్షార సల్ఫర్ లేదా జిప్సం ముఖ్యంగా నల్ల చౌడు నేలలపై వేసుకోవాలి.సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (12-14%),మెగ్నీషియం సల్ఫేట్ (30 % ), అమ్మోనియం సల్ఫేట్ (24.2% ) వంటి సల్ఫర్‌ను కలిగిన ఎరువులు ఉపయోగించడం.నిలబడిన పంటపై సల్ఫర్ లోపాలను సరిదిద్దడానికి,ఫెర్రస్ సల్ఫేట్ (32.8% ) మరియు ఫెర్రస్ అమ్మోనియం సల్ఫేట్ (16% ) మొదలైనవి ఆకులను పిచికారీ చేయాలి.